

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....

# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523

తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 267 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 7-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు


## పర్యాటక కేంద్రాలుగా తారామతి, దుర్గం చెరువు

**- వందల ఏళ్ల పురానాపూల్ సందర్శనకు ఏర్పాట్లు - పర్యాటక శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు**



**హైదరాబాద్, జులై 6 (వన్‌నేషన్):** రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పర్యాటక శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మూసీ తీరంలో ఉన్న తారామతి బారాదరి ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. దుర్గం చెరువును పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నారు. మంజీర, దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లను ఆధునికీకరించాలని చెప్పారు. టూరిజం హబ్ డెవల్‌పమెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. వికారాబాద్‌లోని వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. యాదగిరి గుట్ట తరహాలో వీరభద్రస్వామి ఆలయానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యావరణహిత పర్యాటకానికి ప్రాధాన్యతనిస్తూ 'క్యూర్' పరిధిలోని అటవీ భూముల్లో పర్యాటక శాఖతో కలిసి 'ఎకో టూరిజం' అభివృద్ధి చేయాలన్నారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో నగరంలోని మరిన్ని ఎకో పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ ప్రాంతాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ఆదేశించారు. పాతబస్తీలోని పురానాపూల్ వంతెనను ప్రత్యేక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు.

## మోదీ ఆరు రోజుల విదేశీ పర్యటన ప్రారంభం..



**న్యూఢిల్లీ, జులై 6 (వన్‌నేషన్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతల తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షిం చడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావే శం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు.

## ఈ 36 జోన్, హైదరాబాద్ వన్నెస్ ఫాలో అప్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో వన్నెస్ వేడుకలు



**నాగోల్, జులై 6 (వన్‌నేషన్):** న్యూ నాగోల్‌లోని ఆరోహణ గ్యాధరింగ్ స్పేస్ లో ఈ 36 జోన్, హైదరాబాద్ వన్నెస్ ఫాలో అప్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాడు వన్నెస్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిం చారు. ఇందులో భాగంగా అందరూ కలిసి సోల్ సింక్ ధ్యానము, ప్రేయర్, చేసుకుని ప్రతిరోజూ వారు సాధన చేస్తున్న ముక్తి గురువులు అందించిన బోధన వారి నిత్య జీవితంలో ఎలా ఉపయోగపడిందో వారి అనుభవాలను పంచుకున్నారు, అలాగే అందరూ కలిసి కాసేపు ఆహ్లాదంగ గడిపా రు. అందరూ కలిసి వారి వారి ఇష్ట దైవాని కి కృతజ్ఞత లు తెలియజేశారు. ఈ వేడుకలకు అతిథిగా రిటైర్డ్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ఆయనకు కమ్యూనిటీ సభ్యులు ఘనంగా సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విధి నిర్వహణలో జరిగిన అనుభవాలను నెమర వేసుకుంటూ ఇక విశ్రాంత తర్వాత సమాజానికి తన వంతు బాధ్యతగా సేవ చేస్తానని అన్నారు. ఈ వన్ నెస్ కి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. తదనంతరం కమ్యూనిటీ మెంబెర్స్ మాట్లాడుతూ ఈ ఏకం వన్ నెస్ వ్యవస్థాపకులు ,ముక్తి గురువులు శ్రీ కృష్ణాజీ, శ్రీ ప్రీతాజి స్థాపించారని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం మనలో నేను అనే భావనను తొలగించుకొని అందరూ ఒక్కటే అనే భావనను పెంపొందించుకొని ప్రశాంత మైన జీవనశైలిని అలవర్చుకోవాలని ఈ ఏకం వన్ నెస్ ను స్థాపించడం జరిగిందన్నారు.



## బ్రాహ్మణుడు ఎప్పుడూ ఎవరికీ వ్యతిరేకి కాదు

**- అందరి శ్రేయస్సు కోసం పాటుపడిన వ్యక్తి బ్రాహ్మణుడు - స్వర్ణ భారతి గోశాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ**



**హైదరాబాద్, జులై 6 (వన్‌నేషన్):** బ్రాహ్మణుడు ఎన్నటికీ ఎవరికి వ్యతిరేకం కాదని, అనాదిగా అన్ని కులాలు మతాల వారిని కలుపుకుపోతూ అందరి శ్రేయస్ కోసం పాటుపడిన వ్యక్తి బ్రాహ్మణుడని, ఏ శు భకార్యం జరిగిన ఆ శు భకార్యంలో అన్ని కులాల వారికి ఉపాధి లభించేలా బ్రాహ్మణుడు కృషి చేశాడని అదే హిందూ మతం యొక్క గొప్పతనం అని స్వర్ణ భారతి గోశాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ బంగారయ్య శర్మ పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం లోని ఎల్.బి.నగర్ బైరామన్ గూడా లోని స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గోశాలలో ఏర్పాటుచేసిన మన బ్రాహ్మణ సంక్షేమ వేదిక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సనాతన ధర్మం తెలియని కొందరు విచ్ఛిన్న శక్తులు సనాతన ధర్మాన్ని, దాన్ని కాపాడుతున్న బ్రాహ్మణులను అణగదొక్కాలని, విచ్ఛిన్నం చేయాలని కుట్రలు పన్నుతున్నారని అందుకు బ్రాహ్మణులంతా ఏకమై వారి కుట్రలను భగ్నం చేసి సనాతన ధర్మాన్ని కాపాడాలని ఆయన కోరారు.

## డా. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**ములుగు, జులై 6 (వన్‌నేషన్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని అయ్యావారిపేట గ్రామ పంచాయతీలో ధర్మవరం గ్రామంలో వాజీడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ములకల ప్రశాంత్ ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు డా. బాబు జగ్జీవన్ రామ్ (బాబుజీ) వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఆయన 40వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతి నిధులు ఆయన చిత్రపటాలకు,విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి సల్లూరి సతీష్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను,ముఖ్యంగా 1971 యుద్ధంలో ఆయన పోషించిన పాత్రను,అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని తెలిపారు.

## చొరబాటుదారులను ఏరి వేయడానికే ఎస్ఐఆర్

**డా.వై.రాజ్ కుమార్ పిలుపు**



**చంద్రాయన్ గుట్ట/ వన్ నేషన్ :** బండ్లగూడ, చంద్రాయన్ గుట్ట నియోజక వర్గం బార్కస్ డివిజన్, వివిధ బూత్ లో బిఎల్ఓ వంశీధర్ రెడ్డితో కలిసి ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ పత్రాలను అంద జేస్తూ, ఎస్ఐఆర్ పై అసత్య ప్రచారాలు చేస్తున్న బిఆర్ఎస్, కాంగ్రెస్ మరియు ఎంఐఎం మాటలను నమ్మొద్దని బిఎల్ఎ డా.వై.రాజ్ కుమార్ ప్రజల్ని కోరారు. తెలంగాణలో వంద శాతం ఓటర్లను మ్యాపింగ్ చేయడమే లక్ష్యంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ప్రారంభంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ మరియు ఎంఐఎం ఉలికి పడుతున్నాయని అన్నారు. సర్ ప్రక్రియ ద్వారా కేవలం దొంగ ఓట్లు, మరణించిన వారి ఓట్లు, చొరబాటుదారుల ఓట్లు తొలగిస్తారని అన్నారు.




# భాష్యం స్కూల్స్ పై చర్యలు ఎక్కడ...?

**- అధికా ఫీజులు పై ఫిర్యాదు చేసి దాదాపు 10 రోజులు కావుస్తున్న పట్టించుకోని డిప్యూటీ డిఈఒ - ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రదీప్ డిమాండ్..**




**ఎమ్మిగనూరు :జులై 07 డి కాసిం (వన్ నేషన్ ప్రతినిధి):** ఆదోని డివిజన్ లో ఉన్న భాష్యం 1&2 బ్రాంచ్లు ఎమ్మిగనూరు పట్టణంలో ఉన్న భాష్యం స్కూల్స్ పై చర్యలు తీసుకోవడంలో డిప్యూటీ డిఈఒ పూర్తిగా విఫలం అయ్యారు అని ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రదీప్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదోని పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ఆదోని డివిజన్ లో భాష్యం స్కూల్స్ లో ప్రభుత్వం నిబంధనలు వ్యతిరేకంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు డొనేషన్స్ రూపంలో దాదాపు వేల రూపాయలు తీసుకుంటున్నారు అని అలాగే స్కూల్స్ లోనే బుక్స్,యూనిఫామ్స్,షూస్,టై తదితర వస్తువులునా అధిక రేట్లు కు విక్రయిస్తూ తల్లితండ్రులు ను నిలువు దోపిడీ చేస్తున్నారు.ఈవిషయం పై గత వారం పీజీఆర్ఎస్ గ్రీవెన్స్ లో సబ్ కలెక్టర్ కార్యాలయంలో భాష్యం స్కూల్స్ పై చర్యలు తీసుకోవాలి అని ఫిర్యాదు చేసిన ఇప్పటి వరకు డిప్యూటీ డిఈఒ గాని ఎంఈఒ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు.ఇప్పటికి అయినా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి భాష్యం స్కూల్స్ ను సిజ్ చేయాలి అని అలాగే డిప్యూటీ డిఈఒపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఈసాక్,చిన్న,ఆనంద్,మహేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# గురు నవోదయ కోచింగ్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

**- ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విద్యార్థికి న్యాయం చేయాలి -**

**పి.డి.ఎస్.యు - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా**




**ఎమ్మిగనూరు:జులై 07 డి కాసిమ్ (వన్ నేషన్ ప్రతినిధి):** పట్టణంలో గురు నవోదయ కోచింగ్ సెంటర్లో ఆత్మహుతి కారకులైన యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి బి మహేంద్ర బాబు,ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు గఫూర్ డిమాండ్ చేశారు.సోమవారం స్థానిక పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కోచింగ్ సెంటర్ లో విద్యార్థులకు సరిపడ వసతులు కల్పించకుండా విద్యార్థులను ఖైదీల బంధిస్తూ సబ్ జైల్ ఏర్పాటు చేయడంతో మానసిక ఒత్తిడి గురై కోచింగ్ సెంటర్లో విద్యార్థులకు ఎలాంటి ఆటవిడుపు లేకుండా ఉదయం 6 గంటల నుండి రాత్రి 8:30 దాకా చదువు పేరుతో విద్యార్థులను మానసికంగా ఇబ్బందులు గురిచేసే పరిస్థితి ఉంది ఇలాంటి పరిస్థితులలో విద్యార్థులు మనోవేదన గురై కోచింగ్ సెంటర్ యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య యత్నానికి పాల్పడే పరిస్థితి ఉందన్నారు.అదేవిధంగా పట్టణంలో ఉన్న కోచింగ్ సెంటర్లకు ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తూ నవోదయ కోచింగ్ పేరుతో లక్షల రూపాయలు దండుకునే పరిస్థితి కనబడుతుంది కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని అనేక సందర్భాల్లో విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.అలాగే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నితీష్ అనే విద్యార్థికి నష్ట పరిహారం చెల్లించాలి అదేవిధంగా యాజమాన్యంపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని వారు అన్నారు.అదేవిధంగా పట్టణంలో అనేక కోచింగ్ సెంటర్లు నవోదయ పేరుతో లక్షల రూపాయలు దోచుకునే పరిస్థితి కనబడుతోంది విద్యార్థులకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించకుండా వారి ఆర్భాటలతోనే విద్యార్థులను నాలుగు గోడల మధ్య మానసికంగా వేధించే పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే ఇలాంటి కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లేనిపక్షంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్,పి.డి.ఎస్.యు నాయకులు మునిస్వామి ప్రతాప్,రాజు,సలాం భాష,వీరేష్,నజీర్,సురేష్,రవి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మెగా జాబ్ మేళా-2026"




**హైదరాబాద్, జులై 6 (వన్‌నేషన్):** తెలంగాణ ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీటీపీఓఏ), జీవీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జులై 10 న ఉస్మానియా యూనివర్సిటీలోని ఓయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో మెగా జాబ్ మేళా-2026" నిర్వహించనుంది. ఈ మేరకు సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మెగా జాబ్ మేళా కు సంబంధించిన గోడ పత్రికను డా. ఎంజీ రామచంద్రన్, జీవీకే, అజయ్ కుమార్, ఎం.రాజు లతో కలసి టీటీపీఓఏ అధ్యక్షుడు డా. జయరాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ నియామక ప్రక్రియలో ప్రముఖ బహుళజాతి సంస్థలతో సహా 100కు పైగా కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పీజీ లేదా ఫార్మసీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ఇందులో పాల్గొనడానికి అర్హులు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ రెజ్యూమ్ లేదా బయోడేటా, ఆధార్ కార్డు, ఆధార్‌తో అనుసంధానించిన మొబైల్ నంబర్, పాన్ కార్డు కాపీ, అన్ని విద్యా అర్హత పత్రాల జిరాక్స్ కాపీలను వెంట తెచ్చుకోవాలి. మరిన్ని వివరాల కోసం అభ్యర్థులు ఈ చరవాణి నంబర్లకు 93919 27259, 8466670308,9441792625 సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

# గ్రోత్ ఇంజన్ నాయకుడు లోకేష్



మనిషై పుట్టిన వాడు కారాదు మట్టి బొమ్మ.. పట్టుదలే ఉంటే కాగలడు మరో బ్రహ్మ.. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు .. మహా పురు షులౌతారు.. తరతరాలకు వెలుగౌతారు.. అడుగో అతడే నారా లోకేష్ .రాజకీయాల్లో చాలా మంది నాయకులు ఉంటారు.కానీ కొందరు మాత్రమే రాష్ట్ర భవిష్యత్తు కోసం నిద్రలేని రాత్రులు గడుపుతారు. నేడు మంత్రి నారా లోకేష్ చేస్తున్నది అదే. రోజు దక్షిణ కొరియా ప్రభుత్వం యువనేతను ఆహ్వానించి ఆయనతో పెట్టుబడుల అంశంపై చర్చించడం ఆషామాషి విషయమేమి కాదు. ప్రపంచ దేశాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన దేశం దక్షిణ కొరియా. అలాంటి దేశం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో కలిసి పని చేయడానికి ముందుకు రావడంమన రాష్ట్రంపై పెరిగిన నమ్మకానికి తార్కాణం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, భారీ పెట్టుబడుల ఆకర్షణ మరియు లక్షలాది ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ అవిరళ కృషి చేస్తున్నారు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నినాదాన్ని దాటి, పనులను వేగవంతం చేసేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే విధానాన్ని ఆయన అమలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం లో ఐటి శాఖమంత్రి నారా లోకేశ్ చేపడుతున్న ఈ పెట్టుబడుల వేట, యువతకు భారీగా ఉపాధి అవకాశాలను తెచ్చిపెడుతున్నాయి, తాజా గాదక్షిణ కొరియా పర్యటనలో ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ . ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా ప్రముఖ పారిశ్రామికవేత్తలతో వరుసగా భేటీ జరుపుతున్న చర్చలు విజయవంతం కావడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు మరిన్ని బడా కంపెనీలు తరలి వస్తాయనే నమ్మకం ప్రజానీకానికి కలుగుతోంది

ఇందులో భాగంగా షూఆల్స్ ఛైర్మన్ లీ చియాంగ్-గెన్‌తో లోకేశ్ సమావేశమై. ఏపీలో షూఆల్స్ పాదరక్షల యూనిట్ పనులు వేగవంతం చేయాలని, ఆర్ అండ్ డీ, ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని షూఆల్స్‌కు మంత్రి ఆహ్వానం పలికారు. ఏపీని రిటైల్, డిస్ట్రిబ్యూషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని సూచించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై షూఆల్స్ ఛైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ.. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇవ్వడం రాష్ట్రానికి శుభపరిణామమనే చెప్పాలి.. ఏపీలో రూ.300 కోట్లతో షూఆల్స్ యూనిట్ ఏర్పాటు కానుంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. నారా లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీకి మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకూ ఒక "గ్రోత్ ఇంజన్" లాంటి నాయకుడనే చెప్పాలి. సాధారణంగా అధికారంలో ఉన్నవారు ఇంట్లోనే ఉండి రాజకీయాలు చేయాలని చూస్తారు. కానీ లోకేష్ బాబు నిరంతరం రాష్ట్రానికి పారిశ్రామిక పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా ఆహర్నిశలు శ్రమిస్తున్నారు.. దేశంలోకి వస్తున్న పెట్టుబడుల్లో సుమారు 25% వాటా మన రాష్ట్రానికి వచ్చేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం 24/7 శ్రమిస్తున్న లోకేష్ బాబు, రాబోయే రోజుల్లో ప్రతి ఇంటినుంచి ఒక పారిశ్రామికవేత్తను అందించే దిశగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకుని ఆదిశగా అడుగులు వేయడం అభినందనీయం. ఆయన నాయకత్వ పటిమపై పారిశ్రామికవేత్తలకు ఉన్న నమ్మకమే ఇందుకు కారణమని చెప్పాలి. అభివృద్ధి వికేంద్రీకరణ అభివృద్ధి అంటే ఒక్క ప్రాంతానికి పరిమితం కాకూడదని యువనేత లోకేష్ నమ్ముతారు. అందుకే అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు కల్పిస్తున్నారు. రాయలసీమను డ్రోవ్ పాట్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీక్ కేంద్రంగా మారుస్తున్నారు. అమరావతిని క్వాంటం వ్యాలీ, రాజధాని నిర్మాణంతో అభివృద్ధి చేస్తున్నారు. వైజాగ్ లో డేటా సెంటర్లు, కాగ్నిజెంట్, టీసీఎస్ వంటి దిగ్గజ ఐటీ కంపెనీల ఏర్పాటుతో ప్రముఖ పారిశ్రామిక నగరంగా తీర్చిదిద్దుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కంపెనీలను ఆహ్వానిస్తున్నారు. గతంలో డావోస్ పర్యటనలు కేవలం ఫోటో షూట్లకే పరిమితమయ్యేవి. కానీ లోకేష్ బాబు పర్యటన వల్ల ఆర్ఎంఆర్ వంటి సంస్థలు విశాఖలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గ్లోబల్ క్యాపబిలిటీ పార్క్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. లోకేష్ బాబు కేవలం రాష్ట్రానికి పరిమితం కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ పెంచుతున్నారు. ఆయన కృషి వల్లం ప్రపంచ స్థాయి ఇన్వెస్టర్లకు మన రాష్ట్రంపై గట్టి సమ్మకం ఏర్పడింది. అమెరికా, అస్ట్రేలియా, కెనరా వంటి దేశాల్లో లోకేష్ పర్యటించి అక్కడి దిగ్గజ కంపెనీలతో మాట్లాడారు. ఫలితంగానే కాగ్నిజెంట్. డేటా సెంటర్లు వంటివి రాష్ట్రానికి వస్తున్నాయి. దావోస్ పర్యటనలో ఆర్ఎంజడ్ లాంటి సంస్థలను ఒప్పించి భారీ పెట్టుబడులు సాధించారు. అమరావతిని కేవలం రాజధానిగానే కాకుండా. భవిష్యత్ తరాల కోసం క్వాంటం వ్యాలీ" గా తీర్చిదిద్దుతున్నారు. ఇక్కడ కేవలం ఉద్యోగాలే కాదు, అత్యాధునిక సాంకేతిక విజ్ఞానం, నైపుణ్యం కూడా యువతకు అందుతాయి. గతంలో అందరూ పనులు. సులభంగా అవ్వాలని (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) అనేవారు. కానీ లోకేష్ బాబు ఒక అడుగు ముందుకు వేసి "స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనే నినాదంతో పనులను వేగవంతం చేస్తున్నారు. పెట్టుబడిదారులకు ఇచ్చే ఇన్సెంటివ్స్ (ప్రోత్సాహకాలు) విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, వెంటనే చెల్లించేలా "ఎస్క్రో అకౌంట్లు' ఏర్పాటు చేసి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచారు. కేవలం ఐటీ మాత్రమే కాదు, ఆర్సిలర్ మిట్టల్ వంటి స్టీల్ దిగ్గజం 2000 ఎకరాల్లో భారీ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 28 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. సీఎం చంద్రబాబు అశయం ప్రకారం ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారవ్వాలి. ఒక పెద్ద కంపెనీ వస్తే దాని చుట్టూ వందలాది చిన్న అనుబంధ పరిశ్రమలు వస్తాయి. తద్వారా స్థానికులకు అపారమైన అవకాశాలు దక్కుతాయి. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు సమానంగా పంచడం (వికేంద్రీకరణ). యువతకు నైపుణ్యాన్ని అందించడం, మరియు పారిశ్రామిక వేగంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పట్టుదలతో లోకేష్ బాబు అహర్నిశలు శ్రమిస్తున్నారు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెట్టుబడిదారులను పర్సెంటేజీ కోసం వేధించారు. దీనివల్ల లూలు గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జాకీ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రాన్ని వదిలి వెళ్లిపోయిన సంగతి విదితమే., దీంతో ఏపీ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది గు. కేవలం అప్పులు పన్నుల ద్వారా వచ్చే ఆదాయంతోనే సంక్షేమ పథకాలు అమలు చేయలేమని.. రాష్ట్రంలో సంపద సృష్టించాలంటే పరిశ్రమలు రావాలన్నదే చంద్రబాబు,లోకేష్ ల ఆలోచన.. కంపెనీలను బెదరించకుండా, వాటికి అవసరమైన భూమిని, ప్రోత్సాహకాలను అందిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందనేది వారి నమ్మకం. లోకేష్ బాబు సుమారు. 3132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, రాష్ట్రంలోని ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ఇన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ఆయన ఏకైక లక్ష్యం. ప్రతిపక్షం ఫేక్ ఆధారాలతో ఇన్వెస్టర్లనుభయపెట్టాలని చూస్తున్నా లోకేష్ బాబు మీద ఉన్న నమ్మకంతో గ్లోబల్ ఇన్వెస్టర్లు ఏపీకి రావడానికి ఉత్సాహం చూపుతున్నారు. రెండేళ్ళపాలనలో రాష్ట్రానికి రూ 20 లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లకే దక్కుతుంది.రాష్ట్రం పారిశ్రామిక ప్రగతి లో సరికొత్త రికార్డులను సృష్టించడం వెనుక ఆ తండ్రి,తనయుల కృషి ఎంతో ఉంది. పరిశ్రమల స్థాపనతో బాటు 20 లక్షల ఉద్యోగాల కల్పన అనేది ఎన్నికల హామీ నినాదం కాదని అది ఒక చారిత్రాత్మక బాధ్యతగా స్వీకరించిన లోకేష్ ఆదిశగా అడుగులు వేయడం రాష్టాభివృద్ధి పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనం.రాష్ట్రం కోసం ప్రపంచం ముందు నిలబడి పెట్టుబడులు తీసుకురావడం,యువతకు ఉద్యోగావకాశాలు సృష్టించడమే నాయకత్వం ఆ నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకున్న లోకేష్ ధ్వర్యంలో ఎపి పారిశ్రామిక రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందని ఆశిద్దాం.

**వాసంశెట్టి సుభాష్, కార్మికశాఖ మంత్రి , ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

# స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 40 వ వర్ధంతి

**ఎమ్మిగనూరు జూలై 6 MD యూసుఫ్ (వన్ నేషన్):** కడప ఉక్కు పరిశ్రమతో రాయలసీమ ప్రజల కల నిజం కాబోతోంది: ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు. ముందుగా, దళితుల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి 40 వ వర్ధంతిని నివాళులు అర్పించారు.- అనంతరం రాయలసీమ అభివృద్ధికి మైలురాయిగా నిలిచే కడప జిల్లా జమ్మలమడుగు ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు జేఎస్‌డబ్ల్యూ (జీూఔ) సంస్థతో కలిసి పునఃప్రారంభించడం హర్షణీయమని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బివి. జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మూడు సార్లు శంకుస్థాపనలు చేసినప్పటికీ, పరిశ్రమ నిర్మాణంలో అంగుళం కూడా పురోగతి సాధించలేదని విమర్శించారు. కడప ఉక్కు పేరుతో ప్రజలను మభ్యపెట్టి, వైఎస్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందేందుకు మాత్రమే ప్రయత్నించిందని ఆరోపించారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన కల్పిస్తోందని తెలిపారు. మైలవరం డ్యాం నుంచి 2 టీఎంసీల నీటి కేటాయింపు, రూ.40 కోట్లతో నాలుగు లైన్ల యాక్సెస్ రోడ్డు నిర్మాణం, ముద్దనూరు నుంచి రైల్వే లైన్ అనుసంధానం, 268 మెగావాట్ల సబ్‌స్టేషన్ ఏర్పాటు,



రాష్ట్ర బడ్జెట్‌లో రూ.25 కోట్ల కేటాయింపు వంటి చర్యలు చేపట్టినట్లు వివరించారు.

స్టీల్ ప్లాంట్ కోసం 1,100 ఎకరాలు, టౌన్‌షిప్ కోసం 200 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా, పర్యావరణహిత 'గ్రీన్ స్టీల్' ఉత్పత్తి లక్ష్యంగా జీూఔ =వఅవష జుఅవతీస్త్రఎ కోసం మరో 2,000 ఎకరాలను కేటాయించడం జరిగింద న్నారు. సుమారు రూ.16,350 కోట్ల పెట్టుబడులతో రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ప్రాజెక్టును 2028 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపు రావడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి గారు ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే వైసీపీ క్రెడిట్ చోరీ, రాజధాని మావిగన్, ఇతర అంశాలపై జగన్మోహన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను ఎమ్మెల్యే గారు తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సేవా తపనకు విశిష్ట సత్కారం..

## గౌరవ డాక్టరేట్ అందుకున్న మందలపు సాయిబాబా చౌదరి

**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 6 (వన్‌నేషన్):** పాండిచ్చేరిలోని కమ్మన్ కళాక్షేత్రంలో నిర్వహించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ వారి అవార్డుల ప్రదానోత్సవంలో, హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, వ్యాపారవేత్త మందలపు సాయిబాబు చౌదరి కి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.

గత 35 సంవత్సరాలుగా ప్రజా, రాజకీయ రంగాల్లో నిరంతరం ప్రజలతో మమేకమై సేవలందిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కరోనా, స్వైన్ ఫ్లూ వంటి మహమ్మారులు, హుద్‌హుద్, తిత్లీ వంటి తుఫాన్లు, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో బాధితులకు అండగా నిలిచారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, విద్యుత్ ప్రమాదాల్లో బాధితులకు అత్యవసర సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు.

అంతేకాకుండా మందలపు రోజారాణి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యా సహాయం, నిరుపేదలకు వైద్య సహాయం, ఉచిత ఆరోగ్య శిబిరాల నిర్వహణ, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. వ్యాపార రంగంలోనూ నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ అందుబాటు ధరల్లో గృహాలను నిర్మించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు.



ప్రజాసేవ, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు, సేవా తపనను గుర్తించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్షిప్ అండ్ ఎక్సలెన్సీ సంస్థ మందలపు సాయిబాబు చౌదరి ని గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది.

ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవనే జీవిత ధ్యేయంగా కొనసాగిస్తున్న మందలపు సాయిబాబు చౌదరి కి ఈ గౌరవ డాక్టరేట్ రావడం ఎంతో సముచితమని కొనియాడుతూ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ



**హైదరాబాద్, జులై 6 (వన్‌నేషన్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఓటరు తమ వివరాలను ఆన్‌లైన్ ద్వారా స్వయంగా నమోదు (Self-Enumeration) చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ వి. సమ్మయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితాను పారదర్శకంగా మార్చేందుకు ఎన్నికల సంఘం డిజిటల్ విధానాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. తప్పులకు తావుండదు: స్వయంగా వివరాలు నమోదు చేసుకోవడం వల్ల తప్పులు జరిగే అవకాశం ఉండదు. యువత పాత్ర: సాంకేతికతపై విద్యావంతులు, యువత అవగాహన పెంచుకోవడంతో పాటు, తమ చుట్టుపక్కల వారికి కూడా ఈ డిజిటల్ ప్రక్రియపై అవగాహన కల్పించాలి. బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని ఓటర్లందరూ బాధ్యతగా ఈ అవకాశాన్ని వినియోగించుకుని, SIR ప్రక్రియను విజయవంతం చేయాలని డిప్యూటీ కమిషనర్ కోరారు.

# ధర్మోజిగూడలో అధునాతన వెంచర్ ప్రారంభం

## వెంచర్ ప్రారంభకులు భూపతి రాజు, పివిఆర్ వెంకట్రావు



**చౌటుప్పల్, జూలై 6 (వన్ నేషన్ న్యూస్):** చౌటుప్పల్ మండలంలోని ధర్మోజీగూడలో పది ఎకరాల మెగా వెంచర్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ వెంచర్ ను కూరపాటి భూపతిరాజ్ తో కలిసి జి ఆర్ డి చైర్మన్ పి వి ఆర్ వెంకట్ రావు బ్రోచర్ ను ఆవిష్కరించారు. జి ఆర్ డి డైరెక్టర్లు గుత్తంల సత్యనారాయణ మూర్తి, రామిడి గణపతి రెడ్డి, దేశ అంజిరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మేము ఎక్కడ వెంచర్ చేసిన మమ్మల్ని కస్టమర్లు బాగా ఆదరిస్తున్నారు. కస్టమ్మర్లే మా దేవుళ్ళు, ఇక్కడ పది ఎకరాల హెచ్ ఎం డి ఏ వెంచర్ ను చౌటుప్పల్, హైదరాబాద్, చుట్టు ప్రక్కలా ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వెంచర్ ను తయారు చేశాం, తక్కువ ధరలో విజయవాడ హైవేకి రూపొందించాము. ఇందులో ఒక గజం ధర 20 వేలు, తూర్పుగాని, ఉత్తరం గాని అయితే 22 వేలు ఉండే విధంగా డ్రైనేజీ, విద్యుత్, 40 ఫీట్ రోడ్లు, ఉండే విధంగా రూపొందిస్తున్నాం. ఈ కార్యక్రమం దేశా ఇన్చార్జి గ్రూప్, జి ఆర్ డి ఇన్ఫ్రా గ్రూప్ వారి ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అలరించిన వైష్ణవి కూచిపూడి రంగ ప్రవేశం

## - సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవీయ విలువలు పడిపోతున్నాయి -

## సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ





**హైదరాబాద్, జులై 6 (వన్‌నేషన్):** అమెరికాలో స్థిరపడి భారతీయ శాస్త్రీయ కూచిపూడి నృత్యాన్ని అభ్యసించి భాగ్యనగరంలో రంగ ప్రవేశం చేయాలనే తన కోరికను నెరవేర్చుకుంది యువ నర్తకి వైష్ణవి తుమ్మల. ఆదివారం రవీంద్ర భారతి ప్రముఖ నాట్య గురువు పసుమర్తి వెంకటేశ్వర శర్మ శిష్యురాలు వైష్ణో తుమ్మల కూచిపూడి నాట్య రంగ ప్రవేశం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, పద్మశ్రీ ఎల్లా వెంకటేశ్వర రావు లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనం చేసి నృత్య ప్రదర్శన ప్రారంభించారు. యువ నర్తకి వైష్ణో కృష్ణ శబ్దం, థిల్లానా, భామ ప్రవేశ దరువు, భో శంభో, మరకతమణి వంటి అంశాలపై నృత్య ప్రదర్శనలు చేసి ఆహుతులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మానవీయ విలువలు పడిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# స్పెషల్ సప్లమెంటరీ పరీక్ష ఏర్పాట్లపై వీసి ఆకస్మిక తనిఖీ



**కూకట్‌పల్లి ప్రతినిధి, జులై 6 (వన్‌నేషన్):** జెఎన్టియుహెచ్ వైస్-ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, జూలై 6న ప్రారంభమై 2026 ఆగస్టు 11 వరకు కొనసాగే 'స్పెషల్ సప్లిమెంటరీ (వన్-టైమ్ ఛాన్స్)' పరీక్షల ఏర్పాట్లను పరిశీలించేందుకు యూనివర్సిటీ పరీక్షల విభాగం (DUEX) కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మొత్తం 17,267 సబ్జెక్టులకు సంబంధించి 4,399 మంది విద్యార్థులు పరీక్షలకు నమోదు చేసుకున్నారు. అనంతరం ఆయన యూనివర్సిటీ పరీక్షల విభాగం కార్యకలాపాలను సమీక్షించి, ఆ విభాగం యొక్క ప్రస్తుత భవిష్యత్తు అవసరాల గురించి ఆరా తీశారు. ఈ తనిఖీ సమయంలో ఐఖజుశ డైరెక్టర్ డాక్టర్ జి. కృష్ణ మోహన రావు మరియు పరీక్షల నియంత్రణాధికారి (Controller of Examinations) డాక్టర్ కె. భాస్కర్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట, జూలై 6 (వన్ నేషన్) :** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన మల్లం ధనమ్మ, పగుడాల వెంకటేశం నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం జిల్లా నాయకులు పూస బాలకిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,సుఖసంతోషాలతో జీవించాలని, ఆకాంక్షించారు. అనంతరం కమ్మలపల్లి మధు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను పరిష్కరించాలని
# ఆర్ కృష్ణయ్య ను కలిసిన బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి ప్రతినిధి, జూలై 6 (వన్ నేషన్):** తార్నాక విద్యానగర్ బిసి భవన్ లో జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కాంగ్రెస్ ..రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్.

ఉచిత విద్య ఉచిత వైద్యం, హాస్టల్ సంక్షేమ పథకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ రేవంత్ రెడ్డి కి డిమాండ్ చేయడం జరిగింది. సోమవారం కార్యాలయంలో జరిగిన జేఏసీ సమావేశంలో చర్చల్లో పాల్గొంటూ కార్పొరేట్ విద్యాసంస్థలు మెడికల్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు కుప్పలు తిప్పలుగా వచ్చినందున పేదలకు చదువు కొనడం కష్టంగా మారింది. పేద విద్యార్థులు చదువులు మానేస్తున్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రత్యేకించి ప్రతి సంవత్సరం బడ్జెట్లో పెట్టి విద్యకు అత్యధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. సోమవారం జరిగిన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ వాళ్లతో చర్చించి తొందరలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం చేయాలని అందులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ కూడా తమ సమస్యలను చర్చించాలని కోరడం జరిగింది. అవినీతి లంచగొండితనం పెరిగిపోయి పోలీస్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్లు ప్రభుత్వ ఆధీనంలో లేనట్టు నోట్ల కట్టలు బంగారు బిస్కెట్లు వెండి... బ్యాంక్ బ్యాలెన్స్ కంట్రోల్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా బేరి రామచంద్ర యాదవ్ మరియు ఆర్కే సాయన్న ముదిరాజ్ కోరడం జరిగింది.

బీసీలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు వర్తింపజేస్తూ బడ్జెట్లో మేమెంతో మాకంత 50 శాతం నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రాజకీయ ఆర్థిక సామాజిక అన్ని విధాల బీసీలకు న్యాయం చేసే వరకు మా పోరాటము ఆపేది లేదని గంటాపథంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీపురం హరికృష్ణ చారి, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు నాయి బ్రాహ్మణ శ్రీశైలం, యాదవ్ విద్యార్థి విభాగం కార్యదర్శి గౌరెల్లి అరుణ్ కుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యపు రవీందర్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు

# బోడుప్పల్ సర్కిల్‌లో 'బెల్టు' బాగోతం

### మత్తులో చిక్కుతున్న నిరు పేద కుటుంబాలు!






**మేడ్చల్ /జూలై 6 /వన్ నేషన్ :** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సర్కిల్-10 పరిధిలోని మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు 'బెల్టు షాపు'ల రూపంలో విస్తరిస్తున్నాయి. దేవేందర్ నగర్, అంబేద్కర్ నగర్, రాజీవ్ నగర్, సీతారాం నగర్, గౌతమ్ నగర్ సహా పలు కాలనీల్లో దాదాపు 15 కు పైగా కేంద్రాల్లో నిబంధనల కు విరుద్ధంగా మద్యం విక్ర యాలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ పరిస్థితి పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ అండదండలతో దందా కాలనీల్లో వెలుస్తున్న ఈ బెల్టు షాపులు రాజకీయ అండ దండలతో యథేచ్ఛగా నడు స్తున్నాయని స్థానికులు ఆరో పిస్తున్నారు.ఎవరు అధికారం లో ఉంటే వారితో సన్నిహితం గా ఉంటూ,అధికారులు వచ్చే సమయానికి ముందుగానే సమాచారం అందుకుని షాపు లను సర్దుబాటు చేస్తున్నార నే విమర్శలు వినిపిస్తున్నా యి. దీనివల్ల క్షేత్రస్థాయిలో అక్రమ దందాకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు పేర్కొంటున్నారు.

### పేదరికంపై 'మద్యం' ప్రభావం

ఈ ప్రాంతా ల్లో అధికంగా నివసించే ఆటో డ్రైవర్లు, దినసరి కూలీలు, సెంట్రింగ్ కార్మికుల సంపాదన అంతా మద్యం మత్తులోనే హరించు కుపోతోంది. కేవలం పెద్దలే కాకుండా, యువత కూడా ఈ వ్యసనానికి బానిసలుగా మారుతుండటంతో కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా దెబ్బతింటున్నాయి. ఇటీవలే 35 ఏళ్ల హరీష్ అనే యువకు డు మద్యం అలవాటు వల్ల తన జీవితాన్ని, కుటుంబాన్ని కోల్పోయిన ఉదంతం ఈ ప్రాంతంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇలాంటి మరణాలు గత పదిహేనేళ్లుగా చోటుచేసు కుంటున్నా, అధికారులు మొద్దునిద్ర వీడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.

### పోలీస్, ఎక్సైజ్ శాఖల స్పంద నపై ప్రశ్నలు

అడపాదడపా తనిఖీలు నిర్వ హిస్తున్నా, క్షేత్రస్థాయిలో అక్ర మ అమ్మ కాలను అరికట్టడం లో ఎక్సైజ్ మరియు పోలీస్ యంత్రాంగం విఫలమవుతోం దని స్థానిక మహిళలు ఆరోపి స్తున్నారు. పోలీసులు తనిఖీ ల పేరుతో వచ్చి మొక్కుబడి గా వ్యవహరిస్తున్నారే తప్ప, ప్రధాన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### క్షేత్రస్థాయిలో మార్పు కోరుతు న్న ప్రజలు :

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో శాంతిభద్రతల పరిరక్షణ లో భాగంగా, కొత్తగా బాధ్యత లు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ ఈ అక్రమ బెల్టు షాపుల దందాపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమంగా మద్యం అమ్ముతు న్న వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకుంటేనే తమ కుటుంబాల్లో ప్రశాంతత నెల కొంటుందని, అసాంఘిక కార్య కలాపాలకు చెక్ పడుతుందని కాలనీ వాసులు ఆకాంక్షిస్తు న్నారు.

# కవి డా. పెరుక రాజుకు "ఎన్టీఆర్ స్మారక కవితా పురస్కారం--2026"




**హైదరాబాద్, జులై 6 (వన్‌నేషన్):** తెలుగు భాషా సంరక్షణను ధ్యేయంగా చేసుకుని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులను ఒకే వేదికపైకి తీసుకువస్తున్న జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ విశ్వ సాహితీ కళావేదిక ఆధ్వర్యంలో, నటసార్వభౌముడు, ప్రజానాయకుడు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా నిర్వహించిన "సాహితీ తారకం" జాతీయ కవితల పోటీ విజయవంతంగా నిర్వహించబడింది. తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన ఎన్టీఆర్ స్మృతులను అక్షరార్చనగా మలిచే లక్ష్యంతో దేశ విదేశాల నుంచి అనేక మంది కవులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. నటనలో నవయుగ వైతాళికుడిగా, పాలనలో పేదల పెన్నిధిగా, తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానాయకుడు ఎన్టీఆర్ వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే విశిష్టమైన కవితలు ఈ పోటీలో సమర్పించబడ్డాయి. ఈ ప్రతిష్ఠాత్మక పోటీలో ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషా వేత్త డా. పెరుక రాజు రచించిన కవిత భావగాంభీర్యం, భాషా సౌందర్యం, కవితాత్మక వ్యక్తీకరణతో ఎంపిక కమిటీని విశేషంగా ఆకట్టుకుని, "ఎన్టీఆర్ స్మారక కవితా పురస్కారం--2026"కు ఎంపికైంది. ఈ సందర్భంగా నేడు నెల్లూరులోని డి.కె.డబ్ల్యూ. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు డా. గజల్ శ్రీనివాస్, విశ్వ సాహితీ కళావేదిక అధ్యక్షురాలు కె. రమావతి, శ్రీమతి మాహేశ్వరి, వన్నం బ్రహ్మయ్య, కోటంరెడ్డి, స్థానిక శాసనసభ్యులు మరియు సంస్థ కార్యవర్గ సభ్యుల చేతుల మీదుగా డా. పెరుక రాజుకు "ఎన్టీఆర్ స్మారక కవితా పురస్కారం", జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో పాటు నగదు బహుమతి ప్రదానం చేశారు. డా. పెరుక రాజు కవిగా, రచయితగా, బహుభాషా వేత్తగా దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా విదేశాల్లోనూ విశేషమైన సాహిత్యాభిమానులను సంపాదించుకున్నారు. ప్రస్తుతం భారత రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ కమిషన్డ్ అధికారిగా విధులు నిర్వహిస్తూ, ఉద్యోగ బాధ్యతలతో పాటు సాహిత్య సేవలను నిరంతరం కొనసాగిస్తున్నారు. అలాగే "మై గిఫ్ట్ యువ సంస్థ" రూపశిల్పిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. డా. పెరుక రాజుకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల సాహితీవేత్తలు, కవులు, కళాకారులు, సామాజికవేత్తలు, సాహిత్యాభిమానులు, మిలిటరీ మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన



**బడంగ్ పేట్ జులై 6 (వన్‌నేషన్):** మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్‌పేట్ సర్కిల్ నాదర్‌గుల్ 57వ డివిజన్ పరిధిలోని గుర్రంగూడ ఆదిత్య నగర్ కాలనీ ఫేస్-3లో రూ.20 లక్షల నిధులతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పి. సబితా ఇంద్రారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా



ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మహేశ్వరం నియోజకవర్గంపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తూ అభివృద్ధి పనులను అడ్డుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అలాగే, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద ప్రతి కార్పొరేషన్‌కు రూ.50 కోట్ల నిధులు, మున్సిపాలిటీలకు రూ. 25 కోట్ల చొప్పున కేటాయించి, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యాయని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆ నిధులను నిలిపివేశారని, ప్రస్తుతం ఆ నిధులను విడుదల చేయకుండా నిలిపివేయడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకోవడం మానుకుని, ఆనాడు మంజూరైన స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుర్రం సాయికిరణ్ రెడ్డి, ముత్యం రెడ్డి, రామిడి రామిరెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్
## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ సర్కిల్



**హైదరాబాద్, జులై 6 (వన్‌నేషన్):** 57వ డివిజన్ సంబంధించిన కర్రె రమేష్ ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చేరడం జరిగింది. ఇట్టి విషయం మహేశ్వర నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితాఇంద్రారెడ్డి మేడం దృష్టికి బిఆర్ఎస్ కార్యకర్తలుతీసుకొని పోవడం జరిగింది. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 18000 వేల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య, 57వ డివిజన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్ యాదవ్, దండు లక్ష్మణ్, భాస్కర్ పాల్గొనడం జరిగింది.